## సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి

**ఖమ్మం టౌన్, జూలై 3 ప్రజా జ్యోతి:** సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్య తెలిపారు. బుదవారం లకారం ట్యాంక్ బండ్, గొల్లపాడు ఛానల్, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ని ఆయన సందర్శించారు. అవి ఏ టైం ఓపెన్ చేస్తారు ఏ టైం కి క్లోజ్ చేస్తారనేది అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. లకారం ట్యాంక్ బండ్ మరియు గొల్లపాడు ఛానల్ పై ఉన్నటువంటి పార్కులు అన్నిటిని సందర్శించి వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకొని వసతులు సరిగా ఉన్నాయా లేవా పార్కుల్ని సందర్శకుల కోసం ఏ సమయాల్లో అనుమతిస్తున్నారు. వీటిని ఎవరు మైంటైన్ చేస్తున్నారు అనే వివరాలను అధికారులను ఆరా తీశారు. వీటిల్లో ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా ఒకవేళ ఉన్న ఎడల తన దృష్టికి తీసుకురావాల్సిందిగా అధికారులకు సూచించారు.


జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

గురువారం 4-7-2024

పేజీలు :8

# మొక్కలను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



2 లో



## 10 వేల మందితో పట్టణంలో ర్యాలీ

## సత్తుపల్లి ని పచ్చల హారంగా తీర్చిదిద్దటమే లక్ష్యం

**సత్తుపల్లి జులై03 ప్రజా జ్యోతి ఆర్. సి:** తరాలకు మంచి చేయాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర అటవీ శాఖ ,పర్యావరణ దేవాదాయ శాఖ, మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనం మహోత్సవ కార్యక్రమానికి రెవిన్యూ గృహనిర్మాణ పౌరసరఫరాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో 10వేల మంది తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. అడవులను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం.. మంత్రి కొండ సురేఖ.నశించిపోతున్న అడవులను కాపాడి పెంచి పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె అన్నారు. కోతులు కోసం పండ్ల మొక్కలను పెంచితే అవి గ్రామాల్లోకి రావు అని మొక్కలను పెంచే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకొని వాటిని అభివృద్ధి చేయటం వల్ల వేడి తగ్గుతుందని భవిష్యత్ తరాలకు పచ్చదనాన్ని అందజేయటమే ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు. అడవుల్లో పళ్ళ మొక్కలు పెంచడం వలన కోతులకు ఆహారం దొరుకుతుందని,అడవి మీద ఆధారపడి జీవించే మనుషులకు ఎంతగానో ఉపయోగపడుతుందని బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరు మొక్కల పెంచే అవసరం వచ్చింది కాబట్టి, వాటిపై శ్రద్ధ చూపాలి అన్నారు. అనంతరం అటవీశాఖ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆమె పరిశీలించారు.

### మనిషి మనుగడకు పచ్చదనం ఎంతో అవసరం..మంత్రి పొంగులేటి

మనిషి బ్రతకాలంటే, మానవ మనుగడకు పచ్చదనం ఎంతో ముఖ్యమని పూర్వకాలంలో ఒక మనిషి 100 ఏళ్లకు పైగా జీవించేవాడని, ఆనాడే అశోకుడు చెట్లు నాటి భవిష్యత్ తరాలకు దారి చూపించిన, మనుషులు మాత్రం లెక్కచేయకుండా వాటిని నరికేస్తున్నారని మనిషి జీవించాలంటే మొక్కలు పెంచాలని, మొక్కలను పెంచడం చాలా కష్టమని, వాటిని నరికేయటం ఎంతో సులభం అని మొక్క నుండి చెట్టు వరకు మనిషికి ఎంతో అవసరం వుందని ,పచ్చదనం యొక్క గొప్పతనం ఆయన తెలిపారు. మనిషికి ప్రశాంతత కావాలంటే పచ్చదనాన్ని చూడంగానే వస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరు ఒక్కొక్క మొక్క నాటే దాన్ని పెంచి పెద్ద చేసే బాధ్యతను తీసుకోవాలని అన్నారు

## రైతు బోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య బాధాకరం

**ఆయన మృతిపై నిజాలు వెలికి తీయాలి**

**ప్రభాకర్ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే...**

**బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు డిమాండ్**



ఖమ్మం ప్రతినిధి, జుల్కె 03 ప్రజా జ్యోతి: చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో వ్యవసాయ భూమి వివాదంలో తనను ఇబ్బందులకు గురిచేశారంటూ బోజడ్ల ప్రభాకర్ అనే రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం నిజానిజాలు వెలికితీయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్‌రావు డిమాండ్

మిగతా 2లో

## సీతారామ ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి

వైరా లింక్ కెనాల్ కోసం మంత్రి తుమ్మల కీలక సంప్రదింపులు

గ్యాస్ పైప్ లైన్ క్రాసింగ్ మరియు ..చైనా సాంకేతిక నిపుణుల వీసాల కోసం అధికారులకు వివరించిన మంత్రి తుమ్మల

ఏపీ సీ.ఎస్ కు పైప్ లైన్ క్రాసింగ్ పనులు సమస్యలపై ఫోన్ లో మాట్లాడిన మంత్రి తుమ్మల

2 లో

# మొక్కలను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

(మొదటి పేజీ తరువాయి)

సత్తుపల్లి పచ్చల హారంగా తీర్చిదిద్దుతానని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. వనమాహొత్సవ సందర్భంగా మొక్కల నాటి అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లిలో వేడి తట్టుకోలేక ఉన్నారని కేవలం అడవులను కాపాడుకోలేకపోవటం వలన ఇలా జరుగుతుందని మొక్కలను పెంచితే వేడి తగ్గుతుంది నీటి వనరుల శాతం కూడా పెరుగుతుందని ఆమె అన్నారు. భవిష్య తరాలు ఆక్సిజన్ దొరక్క ఎన్నో ఇబ్బందులు పడతారని వారికి మనం మొక్కలు నాటి పచ్చదనాన్ని అందిస్తే బాగుంటుందన్నారు.

**మొక్కలను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం.. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా.**

మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉన్నదని రాష్ట్రకాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. గత 15 సంవత్సరాలు నుండి ఆశ స్వచ్ఛంద సంస్థ పేరు మీదుగా కొన్ని వేల మొక్కల నాటి నామని పచ్చదనంపై ఎన్నో ప్రోగ్రాలు చేసి సమాజంలో పచ్చదనంపై అవగాహన కల్పించామని ,ముందు ముందు కూడా మొక్కలు నాటి వాటి బాధ్యత తీసుకొని పెంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ పర్యావరణం సైన్స్ టెక్నాలజీ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి అహ్మద్ నదీమ్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కొత్తగూడం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి బీమా నాయక్ జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ అదనపు కలెక్టర్ నాయక్ ఇన్చార్జి సంస్థల అదనపు కలెక్టర్ సన్యాసయ్య జడ్పీ సీఈవో ఎస్ వినోద్ జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ సత్తుపల్లి బెటాలియన్ కమాండెంట్ వెంకట్ రాములు కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేందర్ గౌడ్ సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కే మహేష్ ప్రకృతి కవి జయరాజ్ మాజీ డిసిసిబి , టి ఎస్ ఈ డబ్ల్యూ సి చైర్మన్ మువ్వా విజయబాబు అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.

# రైతు బోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య బాధాకరం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై బీజేపీ నేత తాంద్ర వినోద్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధానంగా రైతు ఆత్మహత్య బాధాకరమనీ, రైతు మృతిపై భిన్న కథనాలు వెలుగులోకి వస్తున్నాయని తాంద్ర వినోద్‌రావు విస్మయం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మృతి చెందిన రైతు ప్రభాకర్ తనకున్న ఏడెకరాల వ్యవసాయ భూమిలో ప్రొద్దుటూరు గ్రామానికే చెందిన కొందరు మత్యకారులు మూడెకరాలు చెరువు శిఖం ఉందని ఆరోపిస్తున్నారని తాంద్ర వినోద్ రావు పేర్కొన్నారు. 70 మంది మత్యకారులు ఆధారపడిన చెరువును ఆక్రమించినందుకే జేసీబీతో చదును చేశామని మత్యకారులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆత్మహత్య చేసుకున్న రైతు ప్రభాకర్ వీడియోలో మాట్లాడుతూ.. స్థానిక గ్రామస్తులు కొందరు జేసీబి, పొక్లెయిన్లతో పొలాన్ని ధ్వంసం చేశారనీ, దీనిపై స్థానిక అధికారులకు మొరపెట్టుకున్నా ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్న ఆవేదనతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్టు వీడియోలో ప్రకటించాడని ఇందులో ఏది నిజమో రుజువు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తాంద్ర వినోద్‌రావు డిమాండ్ చేశారు. ప్రభాకర్ తనకున్న మూడెకరాలకు తోడుగా చాలా వరకూ చెరువు శిఖం భూమిని ఆక్రమించి సాగుచేస్తున్నట్టుగా చెరువు సొసైటీ మత్యకారులు ఆరోపిస్తుండటం సంచలనం కలిగిస్తోందన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు ఆరోపణలకు, స్థానిక మత్యకారులు, సొసైటీ సభ్యులు చెపుతున్న విషయాలకు పొంతన లేదనీ, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని బీజేపీ నేత తాంద్ర వినోద్ రావు డిమాండ్ చేశారు. భూ వివాదాలకు సంబంధించి రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలనీ, క్షణికావేశంలో రైతులు తమ విలువైన ప్రాణాలు తీసుకుని కుటుంబాలకు భారంగా మారొద్దని తాంద్ర వినోద రావు సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం సాధ్యమైనంత వరకు త్వరితగతిన భూ వివాదాలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సీతారామ ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి



**ఖమ్మం ప్రతినిధి, జూలై 3 ప్రజా జ్యోతి:** సీతారామ ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను అదేశించారు. లింక్ కెనాల్ కు గుజరాత్ గ్యాస్ పైప్ లైన్ క్రాసింగ్ పై తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి కి మంత్రి తుమ్మల వివరాలు అందించగా, గుజరాత్ చీఫ్ సెక్రటరీ తో ఫోన్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడి గ్యాస్ పైప్ లైన్ క్రాసింగ్ కు అనుమతి కోసం తాడేపల్లిగూడెం లో గల పైఫ్ లైన్ జీఎం కు ఆదేశాలు ఇవ్వాలని సీఎస్ శాంతి కుమారి కోరారు. సీతారామ ప్రాజెక్టు నందు 3 పంపుహౌస్ లు నిర్మాణములు పూర్తి అయ్యాయని, అందులో %దీ.+% కొత్తూరువద్ద గల మొదటి పంపుహౌస్ నందు మోటార్ ట్రయల్ రన్, ది: 27.06.2024 నాడు జరిగి విజయవంతమైనదని, వి కె రామవరం వద్ద గల 2వ పంపుహౌస్ లోని పంపును జూలై 15వ తారీఖున మరియు కమలాపురం వద్ద గల 3వ పంపుహౌస్ లోని పంపులను జూలై 20వ తారీఖున ట్రయల్ రన్ చేయుటకు ప్రణాళిక ప్రకారము పనులు జరుగుచున్నాయని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు మెయిన్ కాలువ పనులు మొత్తము జూలై 30వ తారిఖునకు పూర్తి చేసి ఏన్కూర్ కెనాల్(18%ూ%) ద్వార సాగు నీరు సరఫరా చేయుటకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుచున్నాయని, ఏన్కూర్ కెనాల్ (18%ూ% డిస్ట్రిబ్యూటరి) మొత్తము 8.6 %ఎఎ% పొడవు ఉన్నది. ఇది సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ కి.మీ 100.225 వద్ద ప్రారంభమవుతుందన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ (21%ర్% యం.బి.సి) కి.మీ 52.299 వద్ద కలుస్తుంది.దీనిలో మొత్తము 16- సి.యం మరియు సి.డి కట్టడములు ఉన్నాయని, అందులో 07 కట్టడాలు పూర్తి కావచ్చుచున్నావని, మిగిలిన కట్టడాలను కూడా జూలై నెల చివరి వరకు పుర్తిచేయు విధముగా పనులు జ ర ు గ ు చ ు న్నా య ు న్నా ర ు. సీతారామ ప్రాజెక్ట్ లో వైరా లింక్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పట్టుదలగా ఉండగా గ్యాస్ పైప్ లైన్ క్రాసింగ్ అనుమతులు..లిఫ్ట్ మోటార్ల ఎక్సపర్ట్స్ చైనా నుంచి రప్పించే కీలక విషయాలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఫాలో ఆప్ చేశారు. ఆగస్ట్ నాటికి వైరా లింక్ కెనాల్ పనులు పూర్తి చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లింక్ కెనాల్ ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.



# శిథిలావస్థలో భూక్యతండ పాఠశాల

**పాఠశాల గోడలు, పై కప్పు నెర్రెలు పడి పెచ్చులు ఊడబడుతున్న వైనం**

**తిరుమలాయపాలెం, జూన్ 3, ప్రజా జ్యోతి :** మండలంలోని మహమ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని భూక్యతండ గ్రామం ఎస్టి కాలనీలోని ప్రాథమిక పాఠశాల శిథిలస్థితికి చేరింది. శిథిలస్థితికి చేరిన ఈ పాఠశాల నుంచి ప్రమాదం ఎప్పుడు ముంచుకొస్తుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనం 5 సంవత్సరాల క్రితమే శిథిలావస్థకు చేరిందని కాలనీ వాసులు చెప్పారు. ఈ పాఠశాల స్థానంలో నూతన పాఠశాల భవనం నిర్మించాలని కాలనీవాసులు ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు పలుమార్లు తెలియజేశారు. అయినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల గోడలు, శ్లాబు పై కప్పు నెర్రెలిచ్చాయి. అలాగే శ్లాబు పై కప్పు నుంచి అప్పుడప్పుడు పెచ్చులూడి పడుతున్నాయని విద్యార్థులు వారి తలిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా పాఠశాల వరండాలో కూడా గోడలు నెర్రెలిచ్చాయి. వర్షాలు కురిస్తే శ్లాబు కురుస్తుందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఇక పెద్ద వర్షానికి పాఠశాల పడిపోతుందేమోనని వారు ఆందోళనతో ఉన్నట్టు చెప్పారు. ఇక పాఠశాల చుట్టూ ఉన్న ప్రహారి గోడ కూడా లేదు, అందులో అంగన్‌వాడీ కేంద్రం నడుస్తోంది. ప్రమాదం జరగక ముందే విద్యా శాఖ ఉన్నతాధికారులు స్పందించి కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విద్యార్థుల తలిదండ్రులు కోరుతున్నారు. అలాగే నూతన పాఠశాల భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలనని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.





# అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు వితరణ



**ఖమ్మం టౌన్, జూలై 3 ప్రజా జ్యోతి:** నగరంలో 46వ డివిజన్ జూబ్లీపురలో బాలింతలు , గర్భిణీ స్త్రీల సౌకర్యం కోసం తన డివిజన్ పరిధిలోని ఏడు అంగన్వాడీ కేంద్రాలకు కార్పొరేటర్ కన్నం వైష్ణవి బుధవారం తన జన్మదిన%శీ% సందర్భంగా స్వంత ఖర్చులతో 35 కుర్చీలను వితరణ చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని అక్కడ వారికి సరైన పోషక పదార్థాలు అందిస్తారని, క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు . అంగన్వాడి కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తారని వారి సేవలను కొనియాడారు. వారి సూచన మేరకు గర్భిణీల కు, బాలింతల సౌకర్యం కోసం 35 కుర్చీలు అందించామని రానున్న కాలంలో మరింత సేవ చేస్తామని తెలిపారు . ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. సీడీపీఓ కవిత మాట్లాడుతూ కార్పొరేటర్ వైష్ణవి డివిజన్ ప్రజల కోసం అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు వితరణ చేయడం అభినందనీయమన్నారు . ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సత్యశీల, అంగన్వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి , రమాదేవి , శ్రీలత, శోభ , రేణుక , సంధ్య మరియు డివిజన్ మహిళలు పిల్లలు పాల్గొన్నారు .

## ఖమ్మం మున్సిపాలిటీ నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ యువజన నగర ప్రధాన కార్యదర్శి



**ఖమ్మం టౌన్, జూలై 3 ప్రజా జ్యోతి:** ఖమ్మం మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలను స్వీకరించిన అగస్త్య అభిషేక్ ను బిఆర్ఎస్ యువజన నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యాక్రమములో నగర ఉపాధ్యక్షులు సరిపుడి గోపి , కళ్యాణ్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలీలంతా ఐకమత్యంగా ఉండాలి



**ఖమ్మం టౌన్, జూలై 3 ప్రజా జ్యోతి:** పద్మశాలీలంతా ఐకమత్యంగా ఉండి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి అన్నారు. అభ్యుదయ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు జల్లా లక్ష్మీనారాయణ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా రాజీనామా చేసి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘంతో కలిసి పనిచేస్తానని తెలియజేసారు. కమర్తపు మురళి ఆహ్వానాన్ని గౌరవించి వారితో కలిసి నడవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కమర్థపు మురళి మాట్లాడుతూ జల్లా లక్ష్మీనారాయణకు రాష్ట్రంలో సముచిత స్థానం ఇచ్చి గౌరవించుకుంటాం అని తెలియజేశారు . ఇట్టి సమావేశంలో ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా పద్మశాలి ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ , ఖమ్మం నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్ధన్ , బందారు శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా పద్మశాలి విశ్రాంత సంఘం అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలమర్రి కొండల్ రావు , పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ తదితరులు జల్లా లక్ష్మీనారాయణ ని స్వాగతించారు .

# దేశాన్ని అప్పుల ఊబిలో దించిన ప్రధాని మోడీ




**ఖమ్మం టౌన్, జూలై 3 ప్రజా జ్యోతి:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు విధానాల కారణంగా దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని. దేశంలో 150 లక్షల కోట్ల రూపాయిల అప్పుల ఊబిలో కూరుకుపోయింది అని, మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రతి మనిషి పై లక్ష యాభై వేల రూపాయలు ప్రతి ఒక్కరి తలపై అప్పు వేస్తున్నారని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ ఖమ్మం అర్బన్ రాజకీయ శిక్షణా తరగతులను శ్రీకాంత్ ప్రారంభం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోవైపు తీవ్రమైన అధిక ధరలు ప్రతి వస్తువుపై జీఎస్టి వేస్తూ రెండు రకాల దోపిడీని ప్రజల నుండి గుంజుకుంటున్నారని. ధరల పెరుగుదల కారణంగా ప్రజల జీవన విధానం క్షీణిస్తుందని 60 శాతం మంది ప్రజలకు పౌష్టికాహార లోపంతో ఉన్నారని 80 శాతం మంది ప్రజలకు వైద్య సౌకర్యాలు అందటం లేదని మరోవైపు కార్పొరేట్ గుత్తా పెట్టుబడుదారుల శక్తుల అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను తాకట్టు పెడుతున్నారని దేశ సంపదను కారుచౌకగా కట్టబెడుతున్నారని 5 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులను అమ్మేశారని మరోవైపు 12 లక్షల కోట్ల రూపాయలను పన్ను రాయితీ ఇచ్చి రద్దు చేశారని ఆరోపించారు. ఈ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు మరింతగా చేయవలసిన అవసరం వుందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచే పనిలో మోడీ ప్రభుత్వం వుందని, రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ ఆందోళనల పార్టీ శ్రేణులను భాగస్వాములుగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, నాయకులు %ూఖ% మీరా సాహెబ్. బత్తిని ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీ [బాసర] ప్రవేశాల్లో కరేపల్లి మోడల్ స్కూల్ ప్రభంజనం

**సంతోషం వ్యక్తపరిచిన ప్రిన్సిపల్ అక్తర్**



**కారేపల్లి జూలై 03 ప్రజాజ్యోతి:** ట్రిబుల్ ఐటీ బాసర ప్రవేశాల్లో సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో గల తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాదించిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఎండి. అక్తర్ అభినందించి,సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బుధవారం ప్రకటించిన ట్రిబుల్ ఐటీ (బాసర) ప్రవేశాల్లో కారేపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థిని విద్యార్థులు సీట్లు సాదించారు.ట్రిబుల్ ఐటీ లో ప్రవేశం పొందిన వారిలో ఐదుగురు అమ్మాయిలు (సుప్రజ,సృజన, స్టెల్లా,రక్షిత పూజిత) ముగ్గురు అబ్బాయిలు (సాధ్విక్, నీరజ్ కుమార్,నందకిషోర్) సీట్లు సాధించారు. గత సంవత్సరం కంటే ఈసారి అత్యధికంగా బాసర ట్రిబుల్ ఐటీ లో మా విద్యార్థులు సీట్లు సాధించారని,ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదలే వల్లే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని అన్నారు.ఉత్తమ విద్యా బోధనలో మా ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని,ప్రత్యేక క్రమశిక్షణతో విద్యా ంర్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దడమే మా పాఠశాల లక్ష్యమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.

# అడవిని తలపిస్తున్న ఎస్టీ కాలనీ

**సమస్యల వలయం మమ్మల్ని పట్టించుకునే అధికారే లేడా మంచినీళ్లు సాయం చేయండి సారు వ్యాప్తి చెందుతున్న దోమలు**

**కల్లూరు జూలై 03(ప్రజా జ్యోతి) :** మేజర్ గ్రామపంచాయతీ ఎన్ఎస్పి నందు ఎస్టి కాలనీ అడవిని తలపిస్తుంది.ఏ ఒక్క అధికారి మా కాలనినీ పట్టించుకున్న పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్టి కాలనీ సమస్యల వలయంలో కూరుకుపోయింది.కాలనీ అంతా చెట్లు పెరిగి అడవిని తలపిస్తుంటే విషపురుగులు తిరుగుతున్నాయని భయబ్రాంతులకు గురవుతున్నారు.ఏరోజైనా గ్రామపంచాయతీ సిబ్బంది గానీ,అధికారులు గాని వచ్చి పరిశీలించిన పాపాన పోలేదని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడంటూ వారు గోస పెట్టారు.మా అవసరం ఉన్నప్పుడు కేవలం మా ఓట్లు కావాలంటే వస్తారు కానీ మా బాగోగులు పట్టించుకునే నాధుడు లేడు అంటూ వారు తమ బాధను వ్యక్తపరిచారు.మండల కేంద్రం నకు కూతవేటు దూరంలో ఉన్న మాకే ఇట్లాంటి పరిస్థితి దాపురించిందని ఆవేదన చెందుతున్నారు.మేము మనుషులం కాదా మేము జనాభా లెక్కలలో లేమా ఎందుకు మమ్మల్ని విస్మరిస్తున్నారని అధికారులను,పాలకులను ప్రశ్నించారు.కనీసం మాకు త్రాగటానికి మంచినీళ్లు గ్రామ పంచాయతీ నుంచి ఇవ్వటం లేదని కొనుక్కొని తాగే పరిస్థితి లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చెత్తాచెదారంతో నిండిన మా కాలనీలో పాములు భీభత్సంగా తిరుగుతున్నాయని రాత్రి వేళ వీధిలైట్లు సక్రమంగా వెళ్ళకపోవడంతో భయబ్రాంతులతో బ్రతుకుతున్నామని తెలిపారు.చెట్లు పెరగడం వలన పారిశుద్యంతో కాలనీలలో మురుగు నీరు నిల్వ వలన దోమల కాటుతో ప్రజలు అనారోగ్యానికి గురవుతారని ఆందోళన చెందుతున్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన మినీ ట్యాంకు నీళ్లు సక్రమంగా ఇవ్వడం లేదని ఇప్పటివరకు ట్యాంకులు శుభ్రం చేసిన పరిస్థితి లేదని తెలిపారు. గత్యంతరం లేక ఆ నీళ్లే తాగుతున్నామని అన్నారు. చిన్న పిల్లలు ఉన్నారని దోమ కాటు వలన హాస్పిటల్ పాలవుతున్నామని హాస్పిటల్ ఖర్చులు భరించలేక ఆర్థికంగా అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు మా కాలనీ పరిశీలించి తగిన చర్యలు చేపట్టి మమ్ములను ఆదుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



### ఇళ్ల పట్టాలు ఇప్పించండి సారు

25 సంవత్సరాల క్రితం ఎస్టి కాలనీకి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించారు.వాళ్ళు వచ్చినప్పుడు ఇస్తారు వీళ్ళు వచ్చినప్పుడు ఇస్తారని ఎదురు చూడటమే తప్ప ఎదురుచూపులే మిగిలాయి.కానీ ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని ప్రభుత్వం స్పందించి మాకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేసారపు వెంకటేశ్వర్లు,ఉయ్యాల సత్యం, శారద,బాలసాని మురళీకృష్ణ, చెదల రమణ పలువురు పాల్గొన్నారు.

### పింఛన్ ఇపించి ఆదుకోండి సారు

ఇప్పటివరకు ప్రభుత్వం మాకు ఎటువంటి వృద్ధాప్య పించన్ మంజూరు చేయలేదని మేసారపు వెంకటేశ్వర్లు, ఉయ్యూరు సత్యం తమ భాదను వ్యక్తపరిచారు.మేము ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న అధికారులు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయలేదని తమ గోడు వెళ్ళగక్కారు.65 సంవత్సరములు దాటిన కడుపేదలమైన మాకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయించి మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పత్తిలో అంతర పంటల సేద్యంతో కలుపు నివారణ

**ఏవో ఉమామహేశ్వర రెడ్డి**

**కారేపల్లి జులై03 ప్రజాజ్యోతి:** అంతర పంటల సేద్యంతో కలుపు నివారణ చర్యలు చేపట్టవచ్చని మండల వ్యవసాయ అధికారి ఏ. ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో సాగు చేస్తున్నటువంటి పత్తి తో పాటు ఇతర సాగు పంటలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలుపు నివారణ చర్యలపై పలు సూచనలు చేశారు.సింగరేణి మండలంలో దాదాపు 18 వేల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేస్తున్నారని,సుమారు 25 నుండి 30 రోజుల దశలో ఉన్న పత్తి పంటలలో కలుపు నివారణ చర్యలు తప్పక పాటించాలని అన్నారు.దీని కొరకు పత్తి సాళ్ల మధ్యలో అంతర సేద్యం చేసినట్లయితే చాలా వరకు కలుపు నివారణ చేయవచ్చని,అదేవిధంగా బోధల ద్వారా సాగు చేస్తున్న రైతులు అంతర సేద్యం చేయటానికి వీలు లేని రైతులు అందుబాటులో ఉన్న కలుపు మందులైన ప్రోప క్విజఫాఫ్10,పైరితయోబాక్ సోడియం మందును ఎకరాకు 250 మిల్లీలీటర్లు చొప్పున 200 లీటర్ల



కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.కలుపు మందు పిచికారి చేసేటప్పుడు నేలలో తేమ ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.అదేవిధంగా కలుపు నివారణ చేసిన తర్వాత నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు ఎకరాకు 30 కేజీల యూరియా 15 కేజీల పొటాష్ ఎరువులను మొక్కకి మొదలుకు కొంచెం దూరంలో వేసి బోదెతోలినట్లయితే మొక్కలు ఎరువులును సమర్థవంతంగా వినియోగించుకుంటాయని పేర్కొన్నారు.

## ఐ.ఐ.ఐ.టీ బాసర విద్యాసంస్థ కు కూసుమంచి ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపిక

**కూసుమంచి జూలై03 ప్రజా జ్యోతి :** కూసుమంచి ఉన్నత పాఠశాల నుంచి గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఉత్తీర్ణులైన పాశిని.శ్రీజ మరియు తంగెళ్ల. మహాలక్ష్మి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఐ.ఐ.ఐ.టీ బాసరకు ఎంపికయ్యారు.ఈరోజు విడుదలైన మొదటి జాబితాలో మీరు ఎంపికైనారు.పదవ తరగతిలో శ్రీజ 9.8, మహాలక్ష్మి 9.7 జి.పి.ఎ తో అత్యున్నత గ్రేడ్ సాధించారు.గత నాలుగు సంవత్సరాలుగా కూసుమంచి ఉన్నత పాఠశాల నుంచి ప్రతి సంవత్సరం ఇద్దరూ లేక ముగ్గురు విద్యార్థులు ఐ.ఐ.ఐ.టీ బాసరకు ఎంపిక అవుతున్నారు. ఇదే పాఠశాలలో చదివిన బాలిక నవ్య ఐ.ఐ.ఐ.టి బాంబేలో, ఉమేష్ చంద్ర ఎన్.ఐ.టి మిజోరంలో సీటు పొందటం గమనార్హం.



# పదవి విరమణ పోస్టల్ ఉద్యోగి శ్రీనివాస్ కి ఘన సన్మానం

**ఎర్రుపాలెం, జూన్ 3, ప్రజాజ్యోతి:** మండలంలోని భీమవరం గ్రామంలో తపాలా కార్యాలయంలో ఏబీపీఎం గా పనిచేస్తూ పదవి విరమణ చేస్తున్న పోస్టల్ ఉద్యోగి భుఖ్య శ్రీనివాస్ కు బనిగండ్లపాడు సబ్ పోస్ట్ ఆఫీస్ లో బనిగండ్లపాడు ఎస్ పి ఎం గోపాలకృష్ణ , భీమవరం బీపీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పోస్టల్ సూపర్డెంట్ రవికుమార్, మధిర సబ్ డివిజన్ ఐపిఓ కోటేశ్వరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మామునూరు బిపిఎం సత్యనారాయణ, అన్ని గ్రామాల పోస్టల్ జిడిఎస్ సిబ్బంది పాల్గొని శ్రీనివాస్ కి శాలువా కప్పి సన్మానం చేశారు.

# రేపటి జిపి కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

**పగిడికత్తుల రామదాసు**

**కారేపల్లి జులై3 ప్రజాజ్యోతి :** పంచాయతీ కార్మికులకు జిల్లాలో గత ఆరు నెలలకు పైగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్టియు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జులై ఐదో తారీఖున ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగు ధర్నాని జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడి కత్తుల రాందాస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం సింగరేణి మండలంలోని టేకులగూడెం, పోలంపల్లి, భాగ్యనగర్ తండా, తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కే. శ్రీనివాస్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ కు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ,ఈనెల 5వ తారీఖున ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ధర్నాలో గ్రామపంచాయతీ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నాని జయప్రదం చేయాలని కోరారు. జిపి కార్మికుల పలు డిమాండ్లతో ఆ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు హరిచంద్, తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జోగనాగేశ్వరరావు,హరిదాస్,కేళోత్ భద్రు, ఈసం మనోజ్, భూక్యా రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**చింతకాని జులై 3 ప్రజా జ్యోతి :** బుధవారం చింతకాని మండల విద్యాశాఖ అధికారి గౌరవ మోదుగు శాంసన్ పర్యవేక్షణలో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరుగుతోంది, దాన్లో భాగంగా ఈరోజు ఉదయం చింతకాని మండల పరిధిలోని హై స్కూల్ ఆవరణలో గల లచ్చగూడెం భవిత కేంద్రం లో నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపుకు శారీరక మరియు పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి వైకల్యాలతో బాధపడుతున్న 19 సంవత్సరాలలోపు చిన్నారులు వారి తల్లిదండ్రులతో హాజరై ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు, ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో ఆకారపు శివకుమార్ స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ కొదుమూరు వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు శారీర క వై కల్యం గల చిన్నారులకు నిర్వహిస్తున్న ఈ ఉచిత ఫిజియోథెరపీ క్యాంపుకు ప్రతి బుధవారం తమ పిల్లలను తీసుకుని వచ్చి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో శారీరక వైకల్యం బాధపడుతున్న బాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, మరియు . ఫిజియోథెరపీ వైద్యురాలు శ్రీమతి వి. వసంత, మరియు దివ్యాంగ బాలబాలికల మండల ఉపాధ్యాయుడు, కవి కొండల శ్రీనివాస కృష్ణారావు ఐఈ ఆర్ పి, భూక్యా దస్లి కేర్ గివింగ్ వాలంటీర్ లలిత కుమారి పాల్గొన్నారు

## వేలాన్ని నిరసిస్తూ రేపు లెఫ్ట్ ఆందోళన

**ఖమ్మం టౌన్ , జులై 3 ప్రజా జ్యోతి:** బొగ్గు బ్లాకుల వేలాన్ని నిరసిస్తూ ఈ నెల ఐదున శుక్రవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించనున్నామని, కేంద్ర ప్రభుత్వం సింగరేణిని నిర్వీర్యం చేస్తూ బొగ్గు బావులను ప్రైవేటీకరించే కుట్ర చేస్తుందని ఎట్టి పరిస్థితుల్లోను వేలాన్ని నిలిపివేయాలని సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, నున్నా నాగేశ్వరరావు, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు. మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చూస్తుందని ఈ క్రమంలోనే బొగ్గు బ్లాకులను సైతం వేలం -వేస్తున్నారని వారు ఆరోపించారు. వేలాన్ని నిరసిస్తూ జులై ఐదు ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ వద్ద వామపక్ష పార్టీలు, వామపక్ష అనుబంధ కార్మిక సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## వాడి పారవేసే ప్లాస్టిక్ ని నివారించండి.. పర్యావరణాన్ని రక్షించండి

**ఖమ్మం టౌన్, జులై 3 ప్రజా జ్యోతి:**ప్లాస్టిక్ వాడకంతో ప్రమాదం ఉందని కనుక అందరం కలిసి ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేధించాలని ప్లాస్టిక్ బ్యాగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా. కడవెండి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ప్లాస్టిక్ వరం . ఇప్పుడుమాత్రం జీవరాశికి శాపం.. ప్లాస్టిక్ కవర్ల వాడకం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిందని దాని వల్ల ప్లాస్టిక్ చెత్త పెరిగిపోయిందని, చివరకు అది మానవాళికి ముప్పు కలిగించే వాతావరణ కాలుష్యం కలిగిస్తుందన్నారు. ఒక లెక్కప్రకారం ఒక బ్యాగ్ ను మనం 25 నిమిషాలకంటే ఎక్కువ సేపు వాడం వాడిన తర్వాత పడేస్తామని అదిచెత్తలోకి చేరుతుందన్నారు. కుళ్ళిపోయిమట్టిలో కలిసి పోయేందుకు 100 నుంచి 500 సంవత్సరాలు పడుతుందని అన్నారు.

# ప్రభాకర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**25 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి**

**కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.**

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్**



**చింతకాని, జులై 3 ప్రజా జ్యోతి:** చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు బోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మృతుడు కుటుంబాన్ని అయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభాకర్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. 40 సంవత్సరాలుగా పట్టాదార్ పాస్ పుస్తకం ఉండి వారసత్వంగా సాగు చేసుకుంటున్నా 276, 277 సర్వే నెంబర్లు లలో అతనికి ఉన్నటువంటి ఏడున్నర ఎకరాల భూమిని అతని కుటుంబ సభ్యులు కు అప్పగించాలన్నారు. ప్రభాకర్ ను కావాలని హతమార్చారన్నారు. నిందితుల పై పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని శిక్షించాలన్నారు. ప్రభాకర్ భూమిని కొందరు దుండగులు జెసిబి, ప్రొక్లైన్లతో లతో ధ్వంసం చేసి పొలం మధ్యలో కాలువ కొట్టగా రైతు చట్టపరమైన న్యాయం కోరగా ఎటువంటి న్యాయం జరగకపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని వారి కుటుంబానికి న్యాయం జరగాలని పైన తెలిపిన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కమల్ రాజు డిమాండ్ చేశారు. నేరుగా వారి పొలం దగ్గరికి వెళ్లి జరిగిన పరిస్థితిని పరిశీలించారు అనంతరం వారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులను పిల్లలను ఓదార్చారు. ప్రభుత్వం ద్వారా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి బొడ్డు వేంకట రామారావు, గురిజాల హనుమంతరావు, పెనుగోటి రత్నాకర్, వేముల నరసయ్య, పిన్నెల్లి శ్రీనివాస్ హాజరైనారు.

# వరి నారుమడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి**



**కూసుమంచి జులై 3 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో వరి నారుమళ్ళను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో వరి నారుమడి దశలో ఉందని, ఈ దశలో తీసుకోవలసిన జాగ్రత్తల, గట్లపై కలుపు లేకుండా చూసుకోవాలని, గట్లను మరీ వెడల్పుగా కాకుండా సన్నగా చేసుకోవడం వలన ఎలుకలు బెడదను కొంతవరకు తగ్గించవచ్చని తెలిపారు. పొలాన్ని ఎత్తు పల్లాలు లేకుండా సమానంగా చదును చేసుకొని నీరు పెట్టి వారం రోజులు ఆరనివ్వాలి, ఇలా చేయడం వల్ల గత పంట తాలూకా గింజల వలన బెరకులు రాకుండా ఉంటాయి. నారుమడిలో కాండం తొలిచే పురుగు నివారణకు 1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 2 మిల్లీలీటర్ల క్లోరోపైరిఫాస్ ను లీటర్ నీటికి కలిపి ఉపయోగించాలి. నారు పీకే వారం రోజుల ముందు ఐదు సెంట్ల నారుమడికి 800 గ్రాముల నుండి 1000 గ్రాముల కార్బో ఫ్యూరాన్ 3జీ గుళికలు చల్లాలి. నారుమడి పెంచే సమయంలో అధిక వర్షాలు ఉన్నట్లయితే హెక్సా కొనాజోల్ 2 మిల్లీలీటర్లు లేదా 1 మిల్లీలీటరు ప్రొపికొనజోల్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయడం వల్ల నారు ద్వారా వచ్చే తెగుళ్లను అరికట్టవచ్చు అని తెలిపారు. అనంతరం పచ్చిరొట్ట పంట అయిన జీలుగను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు**



**ముదిగొండ జులై 03(ప్రజా జ్యోతి):**రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు అన్నారు.మండలపరిధిలో మేడేపల్లిలో రైతు భరోసాపై బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసాపై ప్రభుత్వమ సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని,విధివిధానాలు ఖరారు చేసి రైతు భరోసాను రైతులందరికీ అందిస్తుందన్నారు.రైతులు ఎవరు కూడా రైతు భరోసా రాదేమోనని ఆధైర్యపడవద్దని రైతులకు ఆయన చెప్పారు.రైతు భరోసాకు రైతుల సలహాలే దిశ నిర్దేశమని,రైతుల సలహాల మేరకే రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందించటమే ప్రభుత్వం యొక్క ఉద్దేశంమన్నారు. అనంతరం రైతుల నుండి రైతు భరోసాపై పలు సూచనలు, సలహాలు, అభిప్రాయాలు సంతకాలు సేకరించారు, ఈకార్యక్రమంలో వరంగల్ కో-పరేటివ్ డిప్యూటీ రిజిస్టర్ నీరజ, అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీదేవి,ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మండల వ్యవసాయ అధికారిణి మందుల రాధ,సొసైటీ సీఈఓ భాగం శ్రీనివాసరావు,ఎఇఒ దివ్యమనిషా సొసైటీ సిబ్బంది కళ్యాణి,శంకర్, బిక్షం పలువురు రైతులు పాల్గొన్నారు.


# ముత్తారంలో బెల్ట్ షాపులను నిషేధించాలి

**మా గ్రామంలో మద్యం నిషేదించండి-ముత్తారం గ్రామస్తులు  తప్పకుండా మద్యంపై చర్యలు తీసుకుంటాం-ఎక్సైజ్ యస్ఐ లత**

**ముదిగొండ జూలై 03(ప్రజా జ్యోతి) :** ముత్తారం గ్రామంలో బెల్ట్ షాపులు పెట్టి మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతున్నారని మద్యం వలన కుటుంబాలు నాశనం అవుతున్నాయని వెంటనే బెల్ట్ షాపులను నిషేధించాలని ఎక్సైజ్ యస్ఐ లతకి బుధవారం ముత్తారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా ముత్తారం యువజన సంఘం అధ్వర్యంలో ఎన్నో సమస్యలను, కేసులను, దెబ్బలను ఎదురుకొని 2011వ నుండి 13 సంవత్సరాలుగా తమ గ్రామంలో మద్యాన్ని నిషేధించామని నాటి నుండి ముత్తారం గ్రామం మద్యానికి దూరంగా ఉంటూ కుటుంబంతో సంతోషంగా ఉంటున్నామన్నారు. కానీ మూడు నెలల నుంచి కొంతమంది వ్యక్తులు తమ వ్యక్తిగత స్వార్థం కోసం ముత్తారం గ్రామంలో కొత్తగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నారని, అందువలన నిత్యం మధ్యం  అందుబాటులో ఉండటంతో గ్రామంలో కొందరు బాగా మద్యానికి బానిస అవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ మద్యం వల్ల పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మద్యాన్ని నిషేదించి తమ కుటుంబలలో వెలుగు నింపాలని వారు కొరారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పూర్తిస్థాయిలో మా గ్రామంలో బెల్ట్ షాపులు నిషేధించాలని వారు కోరారు.

**కలెక్టర్ చెప్పిన మద్యం అమ్మకాలు అగలేదు**

మా గ్రామంలో బెల్ట్ షాపులపై జూన్ 15న జిల్లా కలెక్టర్  వి.పి గౌతమ్ కుమార్ కి ఫిర్యాదు చేయగా వెంటనే ఎక్సేంజ్ సూపర్డెంట్ రామ్ గోపాల్ రెడ్డికి ముత్తారం గ్రామంలో బెల్ట్ షాపులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో సూపర్డెంట్ ముత్తారం



గ్రామంలో పర్యటించి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వ్యక్తులను కౌన్సిలింగ్ రమ్మని పిలిచినా రాపోవటంతో ముదిగొండ మండలంలోని వైన్ షాపులకు ముత్తారం గ్రామానికి బెల్ట్ షాపులకు మద్యం ఇవ్వద్దని ఆదేశాలు ఇచ్చారు. దీంతో ముత్తారం బెల్ట్ షాపులో విక్రయిస్తున్న వ్యక్తులు నేలకొండపల్లి, వెంకటగిరి ఎక్స్ రోడ్డు నుండి రహస్యంగా మద్యం తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకొని ముత్తారం గ్రామంలో పూర్తిగా మద్యం నిషేధించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ముదిగొండ ఎక్సైజ్ యస్ఐ వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన యస్ఐ తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందచేసిన వారు అడపా కమలమ్మ,నారపొంగు గోవిందమ్మ, తాళ్లూరి రమాదేవి, లంజపల్లి విజయరాణి,నారపొంగు తిరుపతమ్మ, గోళ్లముడి సైదమ్మ,నారపొంగు కిరణ్,యూత్ అధ్యక్షులు జాని,కుక్కల నాగరాజు,బంక నాగేశ్వరరావు.అడపా నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

# గోర్ బంజారా పండుగను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

**ఖమ్మం ప్రతినిధి, జూలై 3 ప్రజా జ్యోతి:** గోరు బంజారా జనాభా గణనీయంగా తెలంగాణ రాష్ట్రంలో ఉందని మా గిరిజన సాంప్రదాయ పండుగలు అయిన సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదినం , సీతల్లా (గొడ్ల దాటుడు) పండుగ , తీజ్ (బతుకమ్మ,) పండుగలను ఘనంగా నిర్వహించుటకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండానకు ఒక లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వ నిధులను మంజూరు చేసి, మరియు అట్టి పర్వ దినములలో ప్రభుత్వ సెలవును కూడా ప్రకటించాలని హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రతినిధిగా హాజరైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి , ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ , జాతీయ ఎస్టి కమిషనర్ మెంబర్ జథోడ్ హుస్సేన్ నాయక్ లకు గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ వినతి పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.లచ్చు నాయక్ , ట్రెజరర్ ధరావత్ రాములు ,



ఉపాధ్యక్షులు బి. కోటేశ్వరరావు , కార్యదర్శిలు ఎన్.శ్రీనివాస్ , బి.కిరణ్ సింగ్ , సలహాదారులు ఎం.కేవల్ బాబు , జిల్లాల అధ్యక్షులు ఎం.బాలు సింగ్ , బి.దేవులా , డి.సైదులు , జిల్లాల నాయకులు కె.రాములు , బి.బాలాజీ , బి.దేవేందర్ , టి.రవీందర్ , హరిలాల్ తదితరు పాల్గొన్నారు.

# నేడు జరిగే విద్యా సంస్థల బంద్ కు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు

**ఖమ్మం టౌన్, జూలై 3 ప్రజా జ్యోతి:** నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి పరీక్షను నిర్వహించాలని, లీకేజీ పై సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, రాష్ట్రాలకే పరీక్షలు నిర్వహించే అధికారం కలిపించాలని పలు డిమాండ్లతో విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారాని ఆయన తెలిపారు. ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం గతం నుండి తీవ్రంగా విఫలం అయిందని ఆయన విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేసి, గతంలో



మాదిరిగానే మెడికల్ అడ్మిషన్లు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టేందుకు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యా సంస్థలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ,ఈ నేపథ్యంలో విద్యా సంస్థల బంద్ కు గిరిజన సంఘం సంపూర్ణంగా మద్దతు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. విద్యా సంస్థ బంద్ లో విద్యార్థి, యువజన సంఘాలతో పాటు గిరిజన సంఘం కార్యకర్తలు ,తండా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఆయన కోరారు. బంద్ కు విద్యాసంస్థలు, సహకరించాలని, ప్రజలు కూడా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని భూక్యా వీరభద్రం ఒక ప్రకటనలో కోరారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు రాయల రాము..



**తల్లాడ, జులై 3 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము కలిశారు. బుధవారం సత్తుపల్లిలో వనమహొత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తొలుత జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ తో పాటుగా వనం మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్య్ర కమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన కల్లూరు విద్యార్థి భవిష్



**కల్లూరు జూలై 03(ప్రజా జ్యోతి) :** బాసర త్రిబుల్ ఐటీ లో కంచి భవిష్ అనే విద్యార్థి సీటు సాధించినట్లు కల్లూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాన్ ఖాన్ పేటకు చెందిన కంచు భవిష్ మా పాఠశాలలో పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదివి 9.8 జిపిఏ సాధించి బుధవారం వెలువడిన బాసర త్రిబుల్ ఐటీ ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కంచు భవిష్ సీటు సాధించినట్లు ఆమె మీడియాకు తెలియజేశారు.తమ పాఠశాల నుండి భవిష్ ఎంపిక పట్ల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.పదవ తరగతిలో అదనపు తరగతులు నిర్వహించడానికి స్టడీ మెటీరియల్ అందించిన 1977-78 పూర్వ విద్యార్థులు, అల్పాహారం అందించి విద్యార్థుల భవిష్యత్ కి సహకరించిన తోపుడు బండి ఫౌండేషన్ సాదిక్ అలీ,గ్రామ పెద్దలు విద్యార్థి ఎంపిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.

# దళిత ఎస్సైని మానసికంగా వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తిరుమలాయపాలెం, జూన్ 3, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావు పేటలో ఎస్సైగా భాద్యతలు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ ను మానసికంగా వేధించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా చేసిన సీఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్ల మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ పప్పుల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం తిరుమలాయపాలెం  మండల కేంద్రంలో పప్పుల శ్రీనివాసరావు మాట్లాడుతూ... "సౌమ్యుడిగా, సామాన్య ప్రజల పక్షపాతిగా, అవినీతి మచ్చలేని పోలీసు అధికారిగా ప్రజల మన్ననలు పొంది నిజాయితీగా ఆశ్వరావు పేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ గత ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం చాలా  బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. అశ్వారావుపేట పోలీసు స్టేషనుకు ఐదు నెలల క్రితమే బదిలీ మీద వచ్చిన దళిత ఎస్సై శ్రీనివాసుపై, సీఐ జితేందర్ రెడ్డి అగ్రకుల దురహంకారంతో నాలుగు సార్లు అకారణంగా మెమోలు జారీ చేసి కుల వివక్షతకు గురి చేసిన సి ఐ, కానిస్టేబుళ్ల పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.